

# సాటిమనిషి

మిత్ర

అది లంచ్ టైము కాదు.

కాదు కాబట్టి అందరూ విశ్రాంతిగా కూర్చున్నారు.

ఒకరు న్యూస్ పేపరు చదువుతూ ఆ నాటి విశేషాలు చుట్టూ చేరిన పదిమందికీ వినిపిస్తున్నారు.

దానిమీద చర్చ సాగుతూంది.

"ఇంధన సంక్షోభం ఎప్పుడూ వుండేదే. ఆస్ట్రేలియాలో మన వాళ్ళ క్రికెట్ గురించి చదువు."

"నీకేం! ప్రభుత్వ వాహనంలో వస్తావు. పోతావు. నా స్కూటర్ రోజూ రెండులీటర్లు తాగుతూంది."

"ప్రభుత్వ వాహనం అని ఎగతాళి చేస్తున్నావు కానీ, మొన్నటివరకూ నువ్వూ అదే సిటీబస్సులో ప్రయాణం చెయ్యలేదూ?"

"సిగరెట్లమీద మళ్ళీ పన్నులు పెంచింది ప్రభుత్వం!"

"ఆకాశ రధాలు' సినిమా రేపే రిలీజ్ కదూ. బ్లాక్‌లో అయినా సరే టిక్కెట్టు కొనాలి. రిలీజ్ చెయ్యటం వాయిదా వేసి మూడు నెలలనుంచీ మమ్మల్ని చంపుకు తిన్నాడు ఆ ప్రొడ్యూసరు."

"అరె! గన్‌పైటర్స్ ఇవాళ లాస్ట్ డే. పోనీ లీవ్ ఎప్లయి చేసి మ్యాటినీకి వెళితే!"

సరిగ్గా అలాంటి మూమెంట్‌లో ఎవరో వచ్చి—

"రమణమూర్తి పోయాడుట" అన్నారు.

అంతే!

ఆ వార్త విన్న తరువాత ప్రకృతి స్తంభించిపోయిందా అన్నంత నిశ్శబ్దం ఆవరించింది.

అతను పేపరు మడిచి డ్రాయరులో పడేశాడు.

అందరూ లేచి ఆ వార్త మోసుకు వచ్చిన వ్యక్తి చుట్టూ మూగారు.

"నిజంగానా?"

"అదేం ప్రశ్న. ఇలాంటివి అబద్ధాలుంటాయా?"

"ఎలా పోయాట్ట?"

"పాము కరిచిందట."

"అయ్యో పాపం!"

"ఇంట్లోకి వచ్చిందా పాము?"

"కాదు. ఆయన స్వగ్రామం వెళ్ళాట్ట కూతురి పెళ్ళి గురించి తన అన్నగారితో సంప్రదించాలని. ఆ వూళ్ళోనే పాము కరిచిందట."

"మంత్రం వెయ్యలేదా?"

"అంత అవకాశం లేకపోయిందట. కొద్ది నిముషాలలోనే చనిపోయాడు."

"మరీ దారుణం కదూ!"

"అబ్బ వినటానికే భయంగా వుంది."

"రమణమూర్తి ఇంటి పొరుగు మనిషి ఈ వార్త మన మేనేజరుగారికి చెప్పి వెళ్ళి పోయాడు."

"ఇంతకీ పోయిందెప్పుడు?"

"నిన్న మధ్యాహ్నం చనిపోయాడుట. రాత్రి శవాన్ని టాక్సీలో వేసుకుని, రమణమూర్తి అన్నయ్య హైదరాబాదు చేరుకున్నాడు."

"ఇంత దూరం తీసుకు రావటం ఎందుకు?"

"మరి రమణమూర్తి భార్య పిల్లలు ఇక్కడేగా వుంది. ఆఖరి చూపుకోసం అయినా తీసుకురావాలిగదా?"

క్రమంగా వార్త ఆఫీసుఅంతా పాకి పోయింది.

గుంపులు గుంపులుగా చేరి రమణమూర్తి

మరణం పట్ల దిగ్భ్రాంతి చెందుతూ, అతని కుటుంబం పట్ల సానుభూతి వ్యక్తం చెయ్యసాగారు.

"రమణమూర్తి నాకు తెలిసినంత వరకు దేముడిలాంటి మనిషి. ఒకసారి నాకు చాలా సహాయం చేశాడు."

"ఆ మానవుడు ఎల్లవేళలా చిరునవ్వు చిందిస్తూ కులాసాగా మాట్లాడేవాడు."

"అందాకా ఎందుకు—తను ఈ ఆఫీసులో అంత సీనియరు అయినా అలా ఫీల్ అయ్యే వాడు కాదు. అందరితోనూ క్లోజ్‌గా వుండే వాడు!"

"మీరు చెప్పింది నిజమే. మొన్న యాన్యువల్ ఎకౌంట్సు సమయంలో తనకి సంబంధం లేకపోయినా నా సీటుకి వచ్చి బోలెడంత సహాయం చేశాడు"

"కానీ అంత హఠాత్తుగా పోవటం ఆ కుటుంబానికి పెద్ద దెబ్బే."

"అవును మరి. పెళ్ళి ఈడుకొచ్చిన కూతురుకాక-ఇంకా పైకిరావలసిన ముగ్గురు చిన్నవాళ్ళున్నారట."

"ఏమైనా అతని కుటుంబాన్ని ఆ భగవంతుడే కాపాడాలి."

"అతనికి ఫార్టీ ఫైవు కూడా దాటవు. అప్పుడే నూరేళ్ళు నిండిపోయాయి."

"మంచివాళ్ళు ఎక్కువ కాలం జీవించరట."

"ఏమైనా రమణమూర్తి ఇంకా కళ్ళ ముందే మెదులుతున్నాడు. పోయాడంటే నమ్మకం కలగడం లేదు."

ఇంతలో ఆఫీసు మేనేజరుగారు తన కాబిన్‌లోంచి బయటకు వచ్చారు.

ఆయన ముఖంలో విషాద ఛాయలు.

క్లుప్తంగా తన సంతాపం వ్యక్తపరిచి. రమణమూర్తి అంత్యక్రియలకు ఎటెండ్ కాదలచిన వారికోసం ఆఫీసు వెహికిల్ ఎరేంజి చేసినట్టు. అది మరో అరగంటలో బయలుదేరుతుందని ప్రకటించి. తిరిగి తన కేబిన్ ప్రవేశం చేశారు.

"మనం వెళ్ళాలంటావా?"

"వెళ్ళి చేసేది ఏముంది. పోయినవాడు ఎలాగూ పోయాడు."

"మనం ఎందుకు వెళ్ళటం. అతని సెక్షనువాళ్ళు ఎలాగూ వెళ్తారు."

"వెళ్ళకపోతే బాగుంటుందా?"

"ఇందులో బాగేమిటి. ఓగేమిటి. మనం అంతా చుట్టూ నిలబడితే పోయినవాడికి తిరిగి ప్రాణం వస్తుందా?"

"ఎంతైనా శ్మశానయాత్రలో పదిమంది వుంటే తలా ఒకపని అందుకోవచ్చు."

"నిజమే. కానీ అతను అనాధ కాదుగదా. వాళ్ళ అన్నయ్య ఎలాగూ వున్నాడు. ఊళ్ళో బోలెడు బంధువర్గం వుంది."

"అంతగా అయితే సాయంకాలం గానీ. రేపుగానీ వెళ్ళి మిసెస్ రమణమూర్తికి కండోలెన్సెస్ చెబితే సరిపోతుంది."

"ఇప్పుడు వెళ్ళటం సెలవు దండగ."

"లీవ్ ఎప్లయి చెయ్యకుండా వెళ్ళడానికి మన మేనేజరు పర్మిషన్ ఇవ్వడా?"

"ఒకరిద్దరిని వెళ్ళనీయవచ్చుకానీ మిగిలిన వాళ్ళు లీవ్ పెట్టవలసివస్తుంది."

"మనం అంతా కంట్రిబ్యూట్ చేసి కొంత డబ్బు ఈ సమయంలో అందించడం మంచిది."

"అదేదో మన మేనేజరు చూసుకోవాలి. మనకెందుకు?"

"నిజమే. మన మేనేజరుగారి పిల్లలకు ట్యూషను చెప్పేవాడట రమణమూర్తి. ఆ మాత్రం చూసుకోడంటావా?"

"ట్యూషను వూరికే చెప్పలేదులే."

"మరి?"

"ప్రమోషను ఇప్పించినందుకు."

"ప్రమోషను సీనియారిటీ మీద వచ్చిందిగా."

"నీకు తెలియదులే. ఆ రమణమూర్తిదీ మేనేజరుదీ ఒకే కులం. అందుకే గణపతి రావుకి రావలసిన ప్రమోషను రమణమూర్తికి దొరికింది."

"అమ్మ! ఇంత కుంభకోణం వుందన్న మాట."

"మరి ఏమిటనుకున్నావు?"

"అందుకేనన్నమాట మేనేజరు ఆఫీసు వేన్ ఎరేంజ్ చెయ్యటం!"

"ఈ టైములో మనం వెళ్తే అక్కడ ఏదో ఖర్చు మన మీద పడుతుంది."

"అంతేకాదు. ఆఫీసువాళ్ళు వచ్చి చేశారన్న పేరుంటుందిగానీ. క్రెడిట్ అంతా మేనేజరు కొట్టేస్తాడు."

"పోనీలే మనకెందుకు! పోయినవాడి గురించి చెడుగా మాట్లాడుకోకూడదు."

"చెడుగా ఏం చెప్పుకున్నాం. వున్న విషయమేగా."

ఇంతలో బయట వేన్ బయలుదేరుతున్నట్టు శబ్దం అయింది.

ఒకరు లేచి కిటికీలోంచి బయటకు చూసి—

—"మేనేజరు, మరో ఇద్దరు వెళుతున్నారు చాలు" అన్నాడు.

"మేనేజరు వెళ్ళిపోయాడా?"

"అహ!"

"అయితే ఇక మనకి ఫ్రీ!"

"ఏదీ ఆ క్రికెట్ స్కోర్ మళ్ళీ ఒకసారి చదువు."

"మేనేజరు ఎలాగూ లేడు కాబట్టి నేను గన్‌ఫైటర్స్ మార్నింగ్ షోకి వెళ్తాను."

"టెలిఫోన్ లాక్ చెయ్యటం మరిచిపోయాడు. థియేటర్‌కు ఫోన్ చేసి 'ఆకాశ రథాలు' పొజిషన్ తెలుసుకోవాలి."

"ఇక ఇదే లాస్ట్ పేకెట్టేమో. రేపటినుంచి ఈ ట్రిబుల్ ఫైవ్‌కి గుడ్ బై."

"నీ పేరు గుర్తుంచుకుంటాను. నా మొహాన ఓ సిగరెట్టు ఇలా పడెయ్యి."



## జూడో ఛాంపియన్ ఉమేష్

ఇటీవలి కాలంలో కరాటే. జూడో వంటి (పోరాట) విద్యలకు కొన్ని సినిమాల కారణంగా కూడా బాగా ప్రచారం లభించింది. ఆత్మరక్షణకు ఈ విద్యలు ఉపయోగిస్తాయని ఆడపిల్లలను కూడా నేర్చుకోమని కొన్ని మహిళా సంఘాలు ప్రోత్సహిస్తున్నాయి. జూడోలో మెళకువలు తెలుసుకొని జాతీయ ఛాంపియన్ అయిన ఢిల్లీకి చెందిన ఉమేష్ ఇప్పుడు అంతర్జాతీయపోటీలలో మన దేశం తరఫున పాల్గొనాలనుకుంటున్నాడు.

మాట తీరులోనూమనిషి తీరులోనుకూడా ఎంతో సౌమ్యంగా కనిపించే ఉమేష్‌కుమార్ రెండు సంవత్సరాలలో 'జూడో' వీరుడుగా ఇరవై ఒక్క పతకాలను సాధించాడంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. అతను బ్రౌన్ బెల్ట్ మాత్రమే సాధించినా పోటీలలో మాత్రం బ్లాక్‌బెల్ట్‌ను సాధించి ఎంతో పేరు తెచ్చుకొన్న పాకిస్తాన్‌కు చెందిన మహమ్మద్ రఫీ. స్విట్జర్లాండ్‌కు చెందిన పీటర్ వంటివారిని కూడా ఓడించాడు.

"జూడోను ఎవరైనా నేర్చుకోవచ్చు. నా గెలుపుకు కారణం నా కృషే. ఈ రోజుకు కూడా నేను రోజూ రెండు గంటలు ప్రాక్టీసు చేస్తాను." అంటాడు ఉమేష్ కుమార్. జూడోతోపాటుగా ఉమేష్ ముష్టి యుద్ధంలో కూడా ప్రతిభావంతుడనిపించుకున్నాడు. ప్రస్తుతం అతను బ్లాక్ బెల్ట్ కోసం కృషి చేస్తున్నాడు.

"స్కూటరు మార్చెయ్యాలి. లాభం లేదు. పెట్రోలు తెగ తాగుతోంది."

"బజాజ్ ప్రియా ఎలాట్‌మెంట్ వచ్చింది. నీకు కావాలేమో చెప్పు."

"ఎంత కావాలో చెప్పు."

"ఓ త్రీ థౌజెండ్. అదీ నీకు కాబట్టి."

"సాటి మనిషి చనిపోతే ఆఫీసుకు సెలవు అయినా ప్రకటించలేదు. మరీ దారుణం!"

"చనిపోయిన వుద్యోగి పట్ల ప్రభుతాకనికి ఆ మాత్రం సానుభూతి. గౌరవం లేక పోవటం సహింపరానిది."

ఇంతలో గోడ గడియారం ఒక గంట కొట్టింది.

అది లంచ్ టైము కాబట్టి అందరూ క్యాంటీను వైపుకి దారితీశారు.

✳


# మీ చిగుళ్లను దృఢంగా వుంచుకోండి మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సునివ్వండి



## కేవలం ఫోర్‌హెన్స్‌లో మాత్రమే చిగుళ్లను దృఢపర్చగల ఒక ప్రత్యేకమైన అస్ట్రింజంట్ కలదు

**ఝల్లుమనిపించే అనుభూతి ఇది పనిచేస్తున్నట్టుగా తెలుపుతుంది.**

ఆరోగ్యవంతమైన పళ్లకు కూడా గట్టి చిగుళ్ల ఆధారం అవసరం. చిగుళ్లు బలహీనమై మెత్తబడి పోయాయంటే మీ పళ్లకున్న గట్టి ఆధారం సడలిపోతుంది. అందుకే, చిగుళ్ల జీవధాతువును సంకోచపరిచి, బిగుతు చేయడానికి సహాయపడే ఒక ప్రత్యేకమైన అస్ట్రింజెంట్‌తోటి సూత్రీకరించబడింది, ఫోర్‌హెన్స్. ఫోర్‌హెన్స్‌తో మీ పళ్లను బ్రష్ చేసుకుంటున్నప్పుడు మీకు కలిగే ఆ ఝల్లుమనిపించే అనుభూతి ఆ అస్ట్రింజంట్ చర్య వల్ల కలిగిందే. అదే, మీ చిగుళ్లను గట్టిగా, బిగుతుగా చేస్తున్న చర్య. దీనితో మీ పళ్లు ఆరోగ్యంగా మరింతకాలం నిలుస్తాయి.


**కనుక మీ పళ్లకొక గట్టి ఆధారం కల్పించండి—ప్రత్యేకమైన అస్ట్రింజంట్ గల ఫోర్‌హెన్స్ టూత్‌పేస్ట్‌ను వాడండి.**



మీ చిగుళ్లు బలహీనమైపోతే ఆరోగ్యవంతమైన పళ్లు కూడా వదులై పోతాయి.



ఫోర్‌హెన్స్‌లోని ప్రత్యేకమైన అస్ట్రింజంట్ చిగుళ్ల జీవధాతువును బిగుతు చేస్తుంది.



దీనితో మీ చిగుళ్లకు మరింతబలం, మీ పళ్లకు మరింత ఆయుష్షు.




**ఫోర్‌హెన్స్‌ను విశ్వసించండి! ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్‌పేస్టు.**

306F-203 TEL